# గుర్తుకొస్తున్నాయి

పోల్కంపల్లి శాంతాదేవి



# గుర్తుకొస్తున్నాయి

కథల సంపుటి

పోల్కంపల్లి శాంతాదేవి

సూర్య ప్రచురణలు
హైదరాబాద్

# ***Gurtukostunnayi***

By **Polkampally Shanthadevi**

© Polkampally Shanthadevi

*First Edition* : 2012

*Price* : ` 100/- $ 10

*For Copies* :

**Polkampally Shanthadevi**
46-94, KDR Nagar
Wanaparthy - 509 103
Mahaboobnagar
&
**All leading Books Shops**

*Book Production* :
**T. Muralidhar Gowd**
93931 76552

*Cover Design* :
**Swapna**

*D.T.P.* :
**K.B.T. Kondaiah**

*Published by* :
**Surya Prachuranalu**
37/202. Rammohan Towers
Huda complex, Saroor Nagar,
Hyderabad - 500 035
Ph: 040-2404 7889

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2761 8261

# నా మాట

నా మొదటి కథానికల సంపుటి ''మరణం అంచున మందహాసం''ను ప్రచురించిన “పుస్తకశిల్పి” శ్రీ తాళ్ళపల్లి మురళీధర గౌడు గారే ఈ సంపుటిని కూడా ఎంతో శ్రద్ధ తీసుకొని వెలుగులోకి తెస్తున్నందుకు ముందుగా వారికి నా కృతజ్ఞతలు.

చక్కటి ముఖచిత్రంతో పుస్తకం అందాన్ని ఇనుమడింపజేసిన చిత్రకారులు శ్రీ స్వప్నగారికి, డి.టి.పి. చేసిన శ్రీ కొండయ్య గారికి, సకాలంలో అచ్చువేసి అందించిన కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ వారికి ధన్యవాదాలు.

ఈ పుస్తకంలో ప్రచురించుటకు ప్రభుత్వ ప్రకటన విడుదల చేసి ప్రోత్సహించిన ఆం.ప్ర. ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ వారికి, ముఖ్యంగా కమీషనర్ శ్రీ బి.వెంకటేశ్ ఐ.ఎ.ఎస్. గారికి, నా రచనలు ఆదరిస్తూ వస్తున్న సహృదయ పాఠకులకు నా నమస్సులు.

*పోల్కంపల్లి శాంతాదేవి*

# విషయ సూచిక


1. గుర్తుకొస్తున్నాయి -------------------------- 05
2. కన్నీరు పన్నీరైన వేళ -------------------------- 21
3. వరమాల -------------------------- 32
4. పతితల్లో పతివ్రతలు -------------------------- 44
5. తాళిబొట్టు -------------------------- 60
6. ముత్యాలమ్మ -------------------------- 85
7. అమ్మంటే... -------------------------- 98
8. నిధి -------------------------- 109
9. ఒక అడుగు ముందుకు వేసి చూడు -------------- 118
10. పాకుడు బండ -------------------------- 136
11. ఈదేశంలో దరిద్రం ఎందుకుంది? -------------- 148
12. నాలాగ ఎందరో! -------------------------- 154
13. ప్రతిజ్ఞ -------------------------- 166
14. 'గని' కాయపు టూపిరిలో... -------------------------- 181
15. దరిచేరిన పడవ -------------------------- 192

# 1

# గుర్తుకొస్తున్నాయి

**మం**చి నిద్రలో ఉండగానే నాకు హఠాత్తుగా మెలుకువ వచ్చింది. అప్రయత్నంగా నా చూపులు ఎడమ చేతికున్న వాచీమీద పడ్డాయి. నాలుగు గంటల సమయాన్ని సూచిస్తున్నాయి వాచీలో ముళ్ళు.

రాత్రి ఎంత పొద్దుపోయి నిద్రపోయినా తెల్లవారు జామున నాలుగు గంటలకు నిద్రలేవడం నాకున్న ఒక అలవాటు. ప్రశాంతంగా ఉండే ఈ బ్రాహ్మీ ముహూర్త సమయాన్ని ఏనాడూ మిస్ కాకుండా ఉండడం నాకు మా అమ్మనుండి వచ్చిన వారసత్వం.

ఆవిడ సాధారణ మధ్యతరగతి గృహిణి. ఆవిడ ఏనాడూ పని మనిషిని పెట్టుకోగా చూడలేదు.

'పని చేసి చేసి అలసిపోతున్నావే, కాత్యాయనీ' అంటూ నాన్నగారు జాలిపడి పనిమనిషిని పెట్టినా నాలుగు రోజులు గడవకముందే ఆమె చేతికి ఊస్టింగ్ ఆర్డర్స్, చేసిన రోజులకు జీతం డబ్బులు అందేవి. సరిగా ఊడ్వడంలేదని, ఎక్కడి చెత్త అక్కడ వదిలివేస్తుందని, అంట్లు జిడ్డుపోవడం లేదని, సబ్బులు మాత్రం బాగా అరగదీస్తుందని ఆమె పనిలోకి వచ్చినప్పటినుండి సణిగిసణిగి ఆమెకు ఉద్వాసన చెప్పిగాని శాంతించేది కాదు.

నలుగురు పిల్లలున్న ఇల్లు అద్దంలా ఉంచుకొనేది. అంట్లు తళతళలాడిపోయేవి. చక్కగా ఉతికి ఎండలో ఆరవేసిన బట్టలు ఒంటిమీద తొడుక్కోగానే కమ్మటి వాసన వచ్చేవి. పాచిపని తెల్లారిసరికి ముగిస్తేగాని మిగతా పనులు సకాలంలో పూర్తికావన్న ఉద్దేశంతో ఆవిడ నాలుగు గంటలకే లేచి, వాకిలి ఊడ్చి నీళ్ళు చల్లి, తెల్లటి ముగ్గుపిండితో ముగ్గువేసి, తరువాత ఇంట్లో పనులు మొదలు పెట్టేది.

ఆవిడ వాకిట్లో చీపురుతో బరబర ఊడుస్తున్న చప్పుడుకే నాకు మెలుకువ వచ్చేది. తర్వాత నిద్రపట్టేది కాదు. తాతయ్య చెప్పే పద్యాలు వల్లెవేసుకోవడమో, స్కూల్లో చెప్పిన పాఠాలు చదువుకోవడమో చేసేవాడిని. తెల్లవారుజామున లేచి చదివే చదువు బాగా ఒంటబడుతుందని చెప్పేవాడు తాతయ్య. అందుకేనేమో నేను స్కూల్లో ఎప్పుడూ ఫస్టునుండేవాడిని.

తరువాత నేను 'లా' చదివి, జడ్జి పోస్ట్‌కు పరీక్షలు రాసి పాసై జడ్జీగా హోదా వెలగబెట్టడానికి ఆ చదువే పునాది అనుకుంటాను. ఇప్పుడు రిటైర్డ్ జిల్లా జడ్జీగా మిగిలిపోయాను. ఈ మధ్యనే షష్టిపూర్తి చేసుకొన్నాను. వయసు పైబడుతున్నందుకేమో శరీరంలో చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

యోగా చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండొచ్చని నా మిత్రుడొకడు చెబితే 'సిద్ధ సమాధి యోగా' కోర్సులో చేరాను.

ఋషి ప్రభాకర్‌జీతో స్థాపించబడిన సిద్ధసమాధి యోగా కోర్సులో చేరి, మా ఊరిలో ఉన్న బ్రాంచీలో శిక్షణ తీసుకున్న తరువాత ఎన్.ఎస్.వై. (నిత్య సమాధి యోగా) చేయడానికి వినుకొండ ఆశ్రమానికి వచ్చాను. నాతోపాటు మా ఊరినుండి ఇరవైమంది దాకా వచ్చారు. ఇంకా చాలా ఊళ్ళనుండి కూడా వచ్చారు.

నేను పడకమీద లేచి కూర్చొని చుట్టూ చూచాను. ఎ.ఎం.సి. శిక్షణకు వచ్చిన వాళ్ళందరు వాళ్ళ వాళ్ళ పడకలమీద గాఢనిద్రలో ఉన్నట్టుగా, ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉన్న వాతావరణంలో చిన్న చిన్న గురకలూ, పెద్ద పెద్ద గురకలూ తమాషాగా వినిపిస్తున్నాయి.

ఊరికి దూరంగా కొన్ని ఎకరాల స్థలంలో, పచ్చని చెట్లమధ్య, చుట్టూ ఓపెన్‌గా వదిలి, రౌండ్‌గా పర్ణశాల టైప్‌లో రెల్లుగడ్డి కప్పుతో ఉన్నదానిలోనే మాకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

రాత్రిపూట మేమంతా పడుకోవడం అక్కడే. ఒక్కసారి వెయ్యిమంది దాకా పడుకునేంత విశాలంగా ఉందది. చుట్టూ ఓపెన్‌గా ఉండడంవల్ల గాలిదేవుడు స్వేచ్ఛగా విహారం సలుపుతూ చల్లగా శరీరాన్ని స్పర్శిస్తున్నాడు.

నేను లేచి పడకబట్టలు మడతపెట్టి, గోడవారగా పెట్టిన నా బ్యాగ్‌మీద పెట్టి నెమ్మదిగా బయటికి వచ్చి నడవడం మొదలు పెట్టాను. ఆశ్రమంలోపలే... ఆశ్రమం

గేటువరకూ ఉన్న చిన్న మట్టిరోడ్డుమీద నడుస్తున్నాను. రెండు రోజుల క్రితమే పెద్ద వర్షం పడ్డట్టుగా నేల తేమ వాసన వస్తూ ఉంది. ఇంకా చీకటి రాజ్యం అంతం కాలేదు. కాని, అక్కడక్కడా వెలుగుతున్న విద్యుద్దీపాల కాంతి చీకటిని చెదరగొడుతుంటే రోడ్డుకు అటు ఇటు ఉన్న పూల మొక్కలను వీక్షిస్తూ నెమ్మదిగా అడుగులు వేస్తున్నాను. వినాయకుడు కొలువున్న చిన్న గుడి కనిపించింది. దండం పెట్టుకొని ముందుకు కదిలాను.

నాకు పేరు తెలియని ఏవో పూలమొక్కలతోపాటు రంగురంగుల బోగన్ విల్లాలు కూడా పెద్ద పెద్ద పొదల్లా అల్లుకుపోయి ఉన్నాయి. రోడ్డుకు అటు ఇటు పెరిగిన పారిజాత వృక్షాలు... కొమ్మల నిండా పూలతో... చిన్నగాలి తెరకే గిలిగింతలు అయినట్టుగా కదిలి జలజల పూలను రాల్చేస్తుంటే అభిషేకంగా స్వీకరిస్తూ పులకించి పోతున్నది నేలతల్లి. కిందికి వంగి సుతిమెత్తగా ఉన్న పారిజాత పుష్పాలను అంతే సుకుమారంగా దోసిలిలోకి తీసుకొన్నాను. గోరింటాకు పండినట్టుగా ఉన్న కాడలతో, మంచుతో తీర్చిదిద్దినట్టుగా ఉన్న రెక్కలతో దివ్య పరిమళాలను వెదజల్లుతుంటే మనసెక్కడికో తేలిపోతున్నట్టుగా అనిపించింది. ఎక్కడో దేవలోకంలో ఉండాల్సినంత అపురూపంగా అనిపించాయవి.

వాటిని కింద పారేయడం ఇష్టంలేక చొక్కాజేబులో పోసుకొని ముందుకు కదిలాను.

గేటువరకూ వెళ్ళి, వెనుదిరిగి మరోదారిన నడవడం మొదలు పెట్టాను. దారి సరిగా లేదు. ఒకసారి నాగలితో దున్ని చదునుచేయనట్టుగా గుంతలు మిట్టలుగా అంతా పొలంలా ఉంది. కొబ్బరిచెట్లు, ఇంకా ఏవో చెట్లు ఉన్నాయి. దూరంగా నాలుగు స్తంభాలతో ఉన్న మందిరమొకటి చీకట్లో రేఖాచిత్రంలా కనిపిస్తూంటే నా అడుగులు అటుపడ్డాయి. దగ్గరగా వచ్చాక తెలిసింది అది రాధాకృష్ణుల మందిరమని.

మందిరంలో కరెంటు బల్బ్ వెలుగుతున్నది. ఇంకా చీకటి తెరలు విచ్చుకోని ఆ తెల్లవారుజాము ఘడియల్లో, పిల్లన గ్రోవి ఊదుతున్న ఆ జగదేకసుందరుడినీ, ఆయన ప్రాణంలో ప్రాణం, ఊపిరిలో ఊపిరి అయిన రాధారాణినీ చూస్తుంటే నా హృదయం భక్తిభావంతో నిండిపోగా రెండు చేతులు జోడించి కళ్ళుమూసుకున్నాను. అప్పటికి అయిదయింది.

ఆశ్రమంలో చెట్లమీద పక్షుల కిలకిలారావాలు మొదలయ్యాయి. కొంచెం దూరంలో ఇంకేదో మందిరం కనిపిస్తుంటే చూద్దామని కదిలాను. ఆశ్రమంలో ఓంకార నాదం వినిపించింది. నేను గబగబా అక్కడికి చేరుకున్నాను. అప్పటికి అందరూ లేచి దంతధావనాది కార్యక్రమాలు పూర్తి చేసుకోవడంలో ఉన్నారు.

పది నిమిషాల్లో అందరం మా మా స్థలాలలో బెడ్‌షీట్లు చక్కగా మడతపెట్టుకొని వేసుకొని 'వజ్రాసనం'లో కూర్చున్నాం. ముందు ఓంకారనాదం... తరువాత ఋషి ప్రభాకర్‌జీతో ఏర్పరచబడ్డ విశిష్ట పద్ధతులతో ప్రాణాయామ, ధ్యానశిక్షణ, తరువాత భుజంగాసనం, హలాసనం, సూర్యనమస్కారాలు మొదలైన వాటిలో శిక్షణ! అంతా పూర్తి అయ్యి "అందరూ స్నానాలు చేసి, పదింటికల్లా ఇక్కడికి వచ్చేయండి. నోటుబుక్కు, పెన్ను తెచ్చుకోవడం మరచిపోవద్దు!" అని చెప్పారు యోగాచార్యులు.

సరిగా పదింటికి వేదికమీద కూర్చున్నారు బాబూజీ. ఆయన వయసు ఏభైకీ, నలభైకీ మధ్య ఉండొచ్చేమో అనిపించింది. కొద్దిగా మందపాటి శరీరంతో, తెల్లటి ముఖానికి కొద్దిగా పెంచిన గడ్డం నల్లటి వలయంలా కనిపిస్తుంటే... ఆధ్యాత్మిక సాధకుల్లో సహజంగా కనిపించే దివ్య వర్చస్సు ఆయన్ని ఆవరించి ఉన్నట్టుగా అనిపించింది.

బాబూజీ ప్రసంగం దాదాపు గంటన్నరదాకా సాగింది. అప్పుడప్పుడు ప్రశ్నలు, జవాబులతో...

"ఈ భూమ్మీద ఏ పశుపక్షులకీ ఇవ్వని ఒక కానుక మనిషికిచ్చాడు భగవంతుడు! అదేమిటి?"

"మాట్లాడగలగడం! మాటలవల్ల తమ భావాలను వ్యక్తపరచగలగడం!"

"ఆలోచించగల మెదడునిచ్చాడు"

ఎవరికి తోచింది వాళ్ళు చెబుతున్నారు.

చిరునవ్వుతో మౌనంగా వింటున్న ఆయన చివరికన్నాడు. "ధర్మాధర్మ విచక్షణా జ్ఞానాన్ని మనిషికిచ్చాడు భగవంతుడు!" అంతటా నిశ్శబ్దం.

"ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అంటాడు గీతలో శ్రీకృష్ణ పరమాత్మ. ఈ ప్రపంచాన్ని నిలబెడుతున్నదే ధర్మం. అన్ని సద్గుణాలు ధర్మాన్నే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2463**

* * *